31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

గురువారం 11 సెప్టెంబర్ 2025 పేజీలు : 8

## పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ

### జగిత్యాల కలెక్టర్ బి.సత్యప్రసాద్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 10:** చాకలి ఐలమ్మ పోరాట యోధురాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అన్నారు. తెలంగాణ రైతాంగ పోరాటంలో వీరవనితగా గుర్తింపు పొందిన ఐలమ్మ వర్ధంతి కార్యక్రమం జిల్లా కలెక్టరేట్ లో బుధవారం జిల్లా బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్, అదనపు కలెక్టర్ బిఎస్ లత లు వీరనారి చాకలి ఐలమ్మచిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ వీరనారి చాకలి ఐలమ్మ తెలంగాణ రైతాంగ పోరాటంలో వీరవనితగా గుర్తింపు పొందిందన్నారు. వీరనారి చాకలిఐలమ్మ త్యాగాలను స్మరిస్తూ, ప్రభుత్వం ఆమె -2లో

## ఇసుక దోపిడీని అరికట్టేందుకే సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం

### ఇసుక బజార్లను సద్వినియోగం చేసుకోవాలి
### జగిత్యాలలో ప్రారంభించిన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 10 :** ఇసుక దోపిడీని అరికట్టేందుకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారని, ఇసుక బజార్లను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. బుధవారం జిల్లాకేంద్రంలోని వాణినగర్ లో ప్రభుత్వ ఖనిజాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలకు ఇసుక అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వం పటిష్టమైన చర్యలు చేపడుతుందని, సాండ్ బజార్ లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. సాండ్ బజార్ ల ద్వారాప్రజలకు తేలికగా ఇసుక లభిస్తుందని, స్టాక్ పాయింట్ల వద్ద 800 చెల్లిస్తే -2లో

## కలెక్టర్ స్పెషల్ ఫండ్ నిధులతో చక చక పాఠశాల గదుల నిర్మాణం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 10 :** ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పనులు చక చక జరుగుతున్నాయి. ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సంఖ్యకు తగ్గా తరగతి గదులు లేవని ఏఎంసీ చైర్మన్ షేక్ సాబేరా బేగం గౌస్ జిల్లా కలెక్టర్ సం దీప్ కుమార్ ఝా దృష్టికి తీసుకుపోగా జిల్లా కలెక్టర్ గురువారం తేది 04-09-2025 పాఠశాలను సందర్శించారు. పాఠశాల కింద పైన అంతస్తులో గదుల నిర్మాణానికి బోరు మోటరుకు వెంటనే స్పెషల్ నిధులు మంజూరు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సందీ ప్ కుమార్ ఝా ప్రకటించారు.అట్టి నిధులతో బోరు మోటారు బిగించి గదుల నిర్మాణం పనులు చకచక జరుగుతున్నాయి.ఇట్టి పనులను జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ గౌస్ భాయి , కాంగ్రెస్ పార్టీ నాయకులు చెన్ని బాబు బండారి బాల్రెడ్డి షకీల్ పర్యవేక్షించారు.




## మావో అగ్రనేతల ఖిల్లా 'జగిత్యాల జిల్లా'



- నాడు గణపతి....నేడు తిరుపతి
- ఇద్దరిది గురు శిష్యుల బంధం
- మావో కేంద్ర కమిటీ సెక్రటరీగా దేవ్ జీ
- దేశవ్యాప్త దృష్టి జగిత్యాల జిల్లా వైపు

చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 10: 47ఏళ్ల క్రితం నాటి జగిత్యాల జైత్రయాత్రను మంగళవారం తలుచుకుంటున్న సమయంలో అదే రోజు మావోయిస్టు పార్టీ కేంద్ర నాయకత్వం కొత్త పేరు ఖారారు చేసింది.అది జగిత్యాల జిల్లా కోరుట్లకు చెందిన తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్ జీ ని జనరల్ సెక్రటరీ గా నియమించారు అంటూ దేశవ్యాప్త ప్రచారాన్ని మీడియా ప్రారంభించారు. తిరుపతికి వచ్చిన పగ్గాలు రావడంతో మళ్లీ కేంద్ర సర్కార్ దృష్టి జగిత్యాల వైపు మళ్లింది. ఇంతకు ముందే జగిత్యాల జిల్లా కు చెందిన ముప్పాళ్ల లక్ష్మణ్ రావు అలియాస్ గణపతి -2లో



## సేవా పక్షం కార్యక్రమాలను విజయవంతం చేయండి...

### -ఎమ్మెల్సీ, సేవా పక్వాడ కన్వీనర్ మల్క కొమురయ్య



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ సెప్టెంబర్ 10 :** భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 17 నుండి తలపెట్టిన సేవా పక్షం కార్యక్రమాలను విజయవంతం చేయాలని , అలాగే 17 సెప్టెంబర్ న తెలంగాణ విమోచన దినోత్సవం, ప్రధాని మోదీ జన్మదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఎమ్మెల్సీ , సేవా పక్వాడ రాష్ట్ర కన్వీనర్ మల్క కొమురయ్య గారు పిలుపునిచ్చారు. బుధవారం రోజున అలుగునూర్ లోని శ్రీ లక్ష్మీనరసింహ గార్డెన్స్ లో సేవా పక్షం జిల్లా కార్యాశాల జరిగింది. ఇట్టి కార్యాశాల సమావేశానికి ముఖ్యఅతిథిగా మల్కా కొమురయ్య హాజరై పార్టీ శ్రేణులకు దిశ నిర్దేశనం చేశారు. పార్టీ ఆధ్వర్యంలో చేపట్టాల్సిన కార్యక్రమాలను బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, జిల్లా సేవా పక్వాడ కన్వీనర్ , ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి లు ఈ సందర్భంగా పార్టీ శ్రేణులకు వివరించారు. 17న జిల్లాలోని అన్ని మండలాలు, మున్సిపాలిటీలో రక్తదాన శిబిరాలను నిర్వహించాలన్నారు. 18న స్వచ్ఛభారత్ కార్యక్రమం, ఆత్మనిర్భర భారత్ , వికసిత్ భారత్ అంశాలపై మహిళా మోర్చా ఆధ్వర్యంలో అసెంబ్లీ స్థాయిలో ప్రోగ్రాములు, చిత్రలేఖనం లాంటి కార్యక్రమాలను చేపట్టాలన్నారు. 21న యువ మోర్చా ఆధ్వర్యంలో నమో మారథన్ ను చేపట్టి , యువత విద్యార్థులను ఈ ప్రోగ్రాంలో భాగస్వామ్యం చేయాలని తెలిపారు. 25న దీన్ దయాళ్ జి కి నివాళులు అర్పించడం, బూత్ స్థాయిలో మొక్కలు నాటడం , జిల్లా స్థాయిలో మేధావులతో సమావేశం, డాక్యుమెంటరీ ప్రదర్శన, ఖాదీ స్టాల్ సందర్శన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. 27 న అసెంబ్లీ, పార్లమెంట్ నియోజకవర్గాలలో దివ్యాంగులకు సన్మానం, ఉపకరణాలు పంపిణీ చేపట్టాలని తెలిపారు. 2న మహాత్మా గాంధీకి , లాల్ బహదూర్ శాస్త్రి లకు నివాళులు, పుష్పాంజలి అర్పించాలని, అదే రోజున ఖాదీ ఉత్పత్తుల కొనుగోలు చేయాలని సూచించారు.మాజీ ఎమ్మెల్యే బొడిగే శోబాక్క మాజి జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ మాజీ మెయర్స్ సునీల్ రావు, శంకర్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిల రమేష్ వసాల రమేష్ కన్నెబొ యిన ఒదెలు బీజేపీ జిల్లా ప్రధానకర్యదర్శి మాడ వెంకట్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కళ్లెం వాసుదేవరెడ్డి సేవా పక్షం జిల్లా కో కన్వీనర్ దుర్శెట్టి సంపత్ గుర్రాల నిర్మల దేవి జిల్లా అధికార ప్రతనిధులు బోంతల కళ్యాణ్ చంద్ర అలివేలు సమ్మిరెడ్డి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పుప్పాల రఘు దండు కొమురయ్య బిజేపీ జిల్లా పదాది కారులు మండల పట్టణ. జోన్ .అధ్యక్షులు జెడ్పీటీసీ ప్రబరీలు సేవా పక్షం మండల కన్వీనర్లు కో కన్వీనర్ పాల్గొన్నారు.

## అంగన్వాడి విద్య భవిష్యత్తుకు పునాది

### -ప్రతి 12 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడు

### -జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్



**చురకలు విలేకరి, రాయికల్, సెప్టెంబర్ 10:** అంగన్వాడి విద్య తోనే భవిష్యత్తుకు పునాది ఉంటుం దని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. బుధవారం రా యికల్ మండలంలోని వీరాపూర్ గ్రామంలో 12 లక్షలు,వడ్డెర కాలనీ గ్రామంలో 12 లక్షల నిధులతో అంగన్వాడి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.రాష్ట్రంలో ప్రతి 12 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయులు ఉన్నారని ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు.త్వరలోనే వీరాపూర్ రామాజీపేట రహదారి పూర్తి చేయిస్తానని అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని పేర్కొన్నారు.రాయికల్ మండలం లో చెక్ డ్యాం ల నిర్మాణం తో సాగు చేసే ఆయకట్టు పెరిగిందని వివరించారు. అనంతరం రాయికల్ పట్టణంలోని గుడేటి రెడ్డి సంఘం భవనంలో కళ్యాణ లక్ష్మి ,ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు పంపించేశారు.తహసిల్దార్ నాగార్జున ,ఎంపీడీవో చిరంజీవి,మండల పంచాయతీ అధికారి సుష్మ,సిడిపిఓ మమత,ఏఈ ప్రసాద్, సింగిల్ విండో చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు,మాజీ ఏఎంసి ఛైర్మెన్ గన్నె రాజిరెడ్డి,నాయకులు అచ్యుత రావు, కోల శ్రీనివాస్, రవీందర్ రావు,పడిగేల రవీందర్ రెడ్డి,అనుపురం శ్రీనివాస్, మర్రిపెల్లి శ్రీనివాస్ గౌడ్, తిరుపతి గౌడ్,ముఖీద్,మల్లయ్యా,కిషన్ రావు,రామ స్వామి,మన్నె గుండ్ల నర్సయ్య,స్వామి రెడ్డి, అంజన్న, శ్రీనివాస్, రాజేశం, పోచయ్య, సాయగౌడ్,మల్లేశం, ప్రవీణ్, గోపి, రవి,నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఇసుక దోపిడీని అరికట్టేందుకే సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం

**మొదటి పేజీ తరువాయి....**ఇసుక ఇంటికే వస్తుందని తెలిపారు. అదేవిధంగా ఇసుక దోపిడీని, దళారీ వ్యవస్థను అరికట్టేందుకు సాండ్ బజార్ లు దోహదపడుతాయని తెలిపారు. స్టాక్ పాయింట్ల వద్ద ఇసుక తరలించడానికి లారీలు అందుబాటులో ఉంటాయని, ఇవి 24 గంటలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ప్రజపాలనలో భాగంగా ఇందిరమ్మ ఇళ్ళు నిర్మించుకుంటున్న లబ్దిదారులకు ఇసుక కొరత లేకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఇదివరకే హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో సాండ్ బజార్ లు ఏర్పాటు ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందని అవి ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ జగిత్యాల



ప్రాంతం వారు సాండ్ బజార్ లను సద్వినియోగం కలెక్టర్ బి. సత్యప్రసాద్ చేసుకోవాలని కోరారు. జిల్లాలో కోర్టుల, కథలాపూర్, ఇబ్రహీంపట్నం ఏరియాలో మాత్రమే ఇసుక రీచ్ లు ఉన్నందున జగిత్యాల, ధర్మపురి నియోజకవర్గ ప్రజలకు ఇసుక కొనుగోలు చేయడం భారంగా మారిందని తెలిపారు. అందువల్ల ప్రభుత్వం తెలంగాణ ఖనిజాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జగిత్యాల పట్టణంలో ముదున్నర ఎకరాల్లో ఇసుక బజార్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. స్వంత అవసరాలకు ఇసుక ఉపయోగించుకునే వినియోగదారులు స్థానిక ఎమ్మార్వో వద్ద రూ.800 చాలాన రూపంలో చెల్లించి ఇసుక పొందాలని తెలిపారు. రవాణా వాహనాలకు, కూలీలకు అదనపు రూపాయలు వినియోగదారులే చెల్లించాలని తెలిపారు. త్వరలో వెల్గటూర్ మండలంలో ఇసుక బజార్ ఏర్పాటుకు పరిశీలన చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు మాత్రం ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం ఉచితంగా ఇసుక లభిస్తుందని తెలిపారు. అనుమతులు లేని ఇసుక అక్రమ రవాణపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల శాసనసభ్యులు సంజయ్ కుమార్, మాజీ మంత్రి జీవన్ రెడ్డి టిజిఎండిసి జనరల్ మేనేజర్ శ్రీనివాస్, అదనపు కలెక్టర్ బిఎస్. లత, జగిత్యాల ఆర్డీవో మధు సూదన్, ప్రాజెక్ట్ అధికారి వినయ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మావో అగ్రనేతల ఖిల్లా 'జగిత్యాల జిల్లా'

**మొదటి పేజీ తరువాయి....** సెక్రటరీ గా పనిచేశారు ఆయన దగ్గర శిష్యుడు మావో సిద్ధాంత నిపుణుడు గా మారిన తిరుపతికి పార్టీ పగ్గాలు అప్పగించారు.ఈ పదవి ఇచ్చారన్న వార్తతో జగిత్యాల జిల్లా అగ్రనేతలకు అడ్డాగా మారింది.తిరుపతి 1980 నుంచి ఆర్ ఎస్ యు కరీంనగర్ జిల్లా అధ్యక్షుడిగా పనిచేసిన ఎస్ ఆర్ ఆర్ కాలేజ్ పూర్వ విద్యార్థి. కోరుట్ల తిరుపతి మావోయిస్ట్ పార్టీ జాతీయ కార్యదర్శి గా ఎన్నికయ్యారని ప్రచారం జరుగుతోంది .ఆయనపై కరీంనగర్ జిల్లా లో ఆర్ ఎస్ యు విద్యార్థి నాయకుడు ఉన్నప్పుడు బీజేపీ ఏబీవీపీ కార్యకర్తలు దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు.ఆ తరువాత తిరుపతి అడవి బాట పట్టారు.ఇక ఆయన విప్లవ రాజకీయాలతో పాటుగా సైనికులవిభాగంలో ఆరితేరిన అనుభవం ఉంది.ప్రపంచదేశ విప్లవ రాజకీయాలపై అవగాహన కలిగి ఉన్న తిరుపతి మాజీ దళపతి గణపతికి ప్రియ శిష్యుడు. విప్లవ పాఠాలు బోధించే తిరుపతిని%ొ%తిరుపతి సార్ అంటూ పిలిచే వారు.దళిత మాల వర్గంకు చెందిన తిరుపతి తండ్రి 1980 దుబాయ్ లో ఉద్యోగం చేస్తూ జీవనం సాగించేవారు. ఆర్థికంగా ఇబ్బందులు లేని కుటుంబం నుంచి విప్లవ రాజకీయాల్లోకి వెళ్లారు.1984 లో ఆయన బస్తర్ వెళ్లారు.చంద్రబాబు పై దాడి స్కెచ్ గీసిన నలుగురిలో తిరుపతి ఒక్కరు.దేశంలో అమిత్షా బలగాలు ముప్పేట దాడులు జరుపుతున్నా కూడా కేంద్ర కమిటీ కీలక సమావేశం జరగినట్టుగా సమాచారం అందింది.ఈ సమావేశంలో మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ నాయకత్వ బాధ్యతలు తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్ జీ కి అప్పగించినట్టుగా తెలుస్తోంది. సెంట్రల్ మిలటరీ కమిషన్ (సి యం సి) చీఫ్ గా, పొలిట్ బ్యూరో సభ్యునిగా పని చేస్తున్న దేవ్ జీ ని కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నట్టుగా ప్రచారం జరుగుతోంది.గతంలో కూడా సెక్రటరీ పనిచేసిన నంబాల్లా కేశవరావు మిలిటరీ చీఫ్ గా పనిచేసిన వారే దేశంలోని 6 రాష్ట్రాల్లో నుండి కేంద్ర కమిటీలో ఉన్నప్పటికీ కేంద్ర కమిటీ కార్యదర్శి బాధ్యత మరోసారి తెలుగు రాష్ట్రాలకు చెందిన వారికే దక్కుతున్నాయి.నాటి పీపుల్స్ వార్ ఆవిర్భావం తరువాత కొండపల్లి సీతారామయ్య సీసీ కమిటీ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించగా ఆయనను ఆ బాధ్యతల నుండి తప్పించి ముప్పాళ లక్ష్మణ్ రావు సుదీర్ఘ కాలం పని చేశారు. 2005లో మావోయిస్టు కమ్యూనిస్ట్ సెంటర్ (యం. సి సి) ఆవిర్భావం తరువాత కూడా ముప్పాళే ఆ బాధ్యతల్లో కొనసాగారు. పార్టీలో సంస్థాగత మార్పులు చేర్పుల జరిపినప్పుడు నంబళ్ల కేశవ రావును కేంద్ర కమిటీ కార్యదర్శిగా ఎన్నుకున్నారు. 2025 మే 21న ఛత్తీస్‌గఢ్ బస్తర్ డివిజన్‌లోని నారాయణపూర్ జిల్లా అడవుల్లో భద్రతా దళాలతో జరిగిన కాల్పుల్లో నంబాళ్ల కేశవ్ రావు అలియాస్ బసవరాజ్ అలియాస్ గగనన్న 28 మంది సహచరులు చనిపోయారు. ఆ తరువాత పార్టీ పొలిట్ బ్యూరో, సెంట్రల్ మిలటరీ కమిషన్ కమిటీల సంయుక్త సమావేశం జరగలేదు. దీంతో పార్టీకి సీనియర్ నేత ముప్పాళ లక్ష్మణ్ రావు దిశా నిర్దేశం చేస్తున్నట్టుగా ప్రచారం జరిగింది. పెద్దపల్లి వేణుగోపాల్ రావు పై మొదట్లో ప్రచారం జరిగింది అయితే తాజాగా కేంద్ర కమిటీ బాధ్యతలను తిప్పిరి తిరుపతికి అప్పగించినట్టుగా వెలుగులోకి వచ్చింది. దీంతో మరోసారి తెలుగు నాయకత్వానికే పట్టం కట్టినట్టయింది.

జగిత్యాలకే జై.....

జగిత్యాలకే రెండో సారి మావోయిస్టు పార్టీ జై కొట్టింది.

ఏపీలోని విజయవాడ ప్రాంతానికి చెందిన కొండపల్లి సీతారామయ్యను బాధ్యతల నుండి తప్పించిన తరువాత ఉమ్మడి కరీంనగర్ జిల్లా నూతనంగా ఆవిర్భవించిన జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రానికి చెందిన ముప్పాళ లక్ష్మణ్ రావు బాధ్యతలు నిర్వర్తించారు. అనంతరం ఏపీలోని శ్రీకాకుళం జిల్లా కోట బొమ్మాలి మండలం జియన్నపేటకు చెందిన నంబళ్ల కేశవరావు పార్టీ సుప్రీంగా వ్యవహరించారు. తాజాగా ఈ బాధ్యతలు అప్పగించిన తిప్పిరి తిరుపతి అలియాస్ దేవుజీ జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని అంబేద్కర్ నగర్ కు చెందిన వారు. పొలిట్ బ్యూరోలో కీలక బాధ్యతలు వహించిన వారికే ఇంతకాలం సీసీ కమిటీ కార్యదర్శి బాధ్యతలు అప్పగించే వారు. ఈ సారీ మిలటరీ కమిషన్ చీఫ్ గా, పొలిట్ బ్యూరో సభ్యునిగా ఉన్న తిప్పిరి తిరుపతికి ఈ బాధ్యతలు అప్పగించడం గమనార్హం. అయితే పెద్దపల్లి పట్టణానికి చెందిన మరో కీలక నేత మల్లోజ్జుల వేణుగోపాల్ పేరు కూడా పరిశీలనకు వచ్చినప్పటికీ దేవుజీ వైపే ముఖ్య నాయకత్వం మొగ్గు చూపినట్టుగా తెలుస్తున్నది. పార్టీ ఆర్థిక వేత్తగా, కేంద్ర కమిటీ సభ్యునిగా పని చేస్తున్న వేణుగోపాల్ అలియాస్ భూపతి అలియాస్ అభయ్ అలియాస్ సోనూ దాదా విధాన నిర్ణయాల్లో కీలక భూమిక పోషిస్తున్నారు. మిలటరీ ఆపరేషన్లలో దిట్టగా పేరున్న ముఖ్య నేతల్లో ఒకరైన దేవ్ జీ కి ఈ బాధ్యతలు అప్పగించినట్టయితే సముచితంగా ఉంటుందని భావించినట్టుగా సమాచారం. దండకారణ్యంలో పార్టీ కార్యకలాపాల నిర్వహణకు ప్రతికూల పరిస్థితులు నెలకొనడం, రెడ్ కారిడార్ ఏరియాలో చాలా భూభాగాన్ని బలగాలు కైవసం చేసుకున్నాయి. అంతేకాకుండా పార్టీ మెయిన్ లీడర్లే లక్ష్యంగా బలగాలు ఆపరేషన్లు చేపడుతున్న క్రమంలో ఎదురు దాడులు చేయాల్సిన ఆవశ్యతకను కూడా కేంద్ర కమిటీ నాయకులు గమనించినట్టుగా తెలుస్తోంది. ఈ కారణంగానే అటు మిలటరీ ఆపరేషన్లు, ఇటు రాజకీయ వ్యవహారాల్లో భాగస్వామ్యం ఉన్న దేవ్ జీ కి బాధ్యతలు అప్పగించినట్టయితే సముచితంగా ఉంటుందని ముఖ్య నాయకత్వం యోచించి ఉంటుందన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.డి కె జడ్ సి లో కూడా మార్పులు చేర్పులు జరిగితే హిడ్మా కు మరింత ఉన్నత పదవి దక్కుతుందని మావోయిస్టు రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

# పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ

**మొదటి పేజీ తరువాయి....** జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహిస్తుందన్నారు. వీరనారి చాకలి ఐలమ్మ పేరిట మహిళా విశ్వవిద్యాలయం, ఏప్రిల్ 2022లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాదులోని కోఠి మహిళా కళాశాలను తెలంగాణ తొలి మహిళా విశ్వవిద్యాలయంగా ప్రకటించింది. ఆ తర్వాత 2024లో అది వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యా లయంగా అవతరించిందని వివరించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ హకీమ్, బి.సి వెల్ఫేర్ అధికారిని జి. సునీత, జిల్లా గ్రామీనా భివృద్ధి శాఖ అధికారి రఘువరన్, యాదగిరి, శ్రీనివాస్ గౌడ్, శ్యామ్ ప్రసాద్,జిల్లా ఆడిట్ అధికారిణి, కలెక్టరేట్ ఉద్యోగులు పాల్గొని నివాళులర్పించారు.

# సంప్రదాయ రీతిలో సంకటహర చతుర్థి

**-ఈశాన్య గణపతికి ప్రత్యేక పూజలు**

**రామకిష్టయ్య సంగనభట్ల...**

కృష్ణ పక్ష చతుర్థిని సంకష్ట హర చతుర్థి అంటారు. వినాయకుని ఆరాధకులు సంకట వినాయక వ్రతం అనేది అత్యంత ప్రాముఖ్యమైన వ్రతంగా భావిస్తారు. ఆ రోజు అంతా ఉపవాసం వుండి సంకట గణేష పూజ సాయం కాలం జరిపి, చంద్రదర్శనం అయినాక వారి ఉపవాసంకు ముగింపు పలికి ఏదన్నా తింటారు. సంకట చతుర్థి ప్రాముఖ్యత భవిష్య పురాణంలోనూ నరసింహ పురాణంలోనూ చెప్పబడింది. సంకట చతుర్థి మహత్యం శ్రీ కృష్ణుడు యుధిష్టరునికి వివరించాడు.సంకట అంటే కష్టములు,ఇబ్బందులు, సమస్యలను హర అంటే హరించేది అని అర్థం.ఋగ్వేదంలో గణపతి వేదాలు, జ్ఞానములకు, కర్మిష్టులకు, సర్వవ్యాపక భక్తుల ప్రభువని సర్వగణాలకు అధి దేవతని,సర్వాహ్లాదకరుడని,సర్వులకు జ్యేష్టుడని,అధినాయకుడని,ఉత్తమ కీర్తి సంపన్నుడని కీర్తించబడ్డాడు.గణపత్య ధర్వ శీర్షోపనిషత్తులో గణపతి సర్వ వ్యాప్తమైన పరబ్రహ్మ స్వరూపమని సృష్టి స్థితి లయములకు కారకుడని,సర్వ కార్యములకు సృష్టికి కర్త హర్త అని ఆనందమయుడని చిన్మయుడని,



లంబోదరుడని,శూర్ప కర్ణుడు రక్తం గుడిగా అభివర్ణించారు.అటువంటి గణపతి సంకటాలను దూరం చేసేవాడని సంకట హరుడుగా పూజించడం అనాదిగా వస్తున్నదే. సంకట హరుని పూజించడానికి కృష్ణ పక్ష చతుర్థి ప్రసిద్ధి.సంకట హర చతుర్థి గురించి శ్రీకృష్ణుడు,ధర్మ రాజుకు వివరించినట్లు పురాణ కథనం.

**సంకట హర చతుర్థి ప్రత్యేకత**

కృష్ణ పక్ష చతుర్థి సంకష్టహర, సంకటహర చతుర్థి అంటారు.ఈరోజు దినమంతా ఉపవాస ముండి, సాయంత్రం,నిశి పూజ, చంద్రదర్శనా నంతరం భోజనాలు చేయడం, నిర్దేశిత ఆచారం. ఇలా చేస్తే సకల కష్టాలు, సంకటాలు తొలగి పోయి, సంకట నాశకుడైన విఘ్న నాయకుని కృపకు పాత్రులు, జన్మరాహిత్యం , మోక్షం సిద్ధించి, సప్త జన్మలు అవసరం లేకనే శాశ్వత గణేశలోక ప్రాప్తి కలుగనున్నట్లు పురాణాలు వివరిస్తున్నాయి.తలపెట్టిన పనులకు విఘ్నాలు కలుగుతూ అశాంతి,మానసిక,శారీరిక రుగ్మతలు, రుణ బాధలు,అనేక కష్టాలు కలుగు తున్నప్పుడు దుష్టగ్రహ పీడన నివారణ కొరకై ప్రతి నెలా సంకష్టహర చవితి నాడు యథాశక్తి విఘ్నేశ్వరుని పూజలు జరపడం సంప్రదాయం.సంకట హర చతుర్థి నాడు కలశ, గణపతి పూజ, పుణ్యాహవాచనం,మహా గణపతి అధర్వ శీర్ష పూజలు,అభిషేకం,అష్టోత్తర అర్చనలు,నివేదన,హారతి,మంత్రపుష్పం, నీరాజన,తీర్థ ప్రసాద వితరణాది సాంప్రదాయక క్రతువులను నిర్వహిం చడం, భక్తుల గోత్రనామాదులతో ప్రత్యేక అర్చనలు, గణపతి ఉపనిషత్ యుక్త అభిషేకా దులను నిర్వహించు కోవడం, భక్తులు తమ స్వగృహాల లోనూ గణపతి పూజ లొనరించి రాత్రి చంద్ర దర్శనానంతరం అరగించడం సనాతన సంప్రదాయం.సంకష్ట చతుర్థి నాడు వినాయక వ్రతాచరణ ద్వారా కుజ దోష సమస్యలు తొలగి పోగలవని, సంకటాలన్ని తొలిగి సఫలత లభించ గలదని వరం ప్రసాదించారని పురాణాలు స్పష్టం చేస్తున్నాయి.

**ఈశాన్య గణపతికి ప్రత్యేక పూజలు**

బుధ వారం కృష్ణ పక్ష చతుర్థి సందర్భంగా ధర్మపురి క్షేత్రంలో శ్రీలక్ష్మీ నరసింహ స్వామి దేవస్థాన అనుబంధ దేవాలయమైన శ్రీరామ లింగేశ్వర ఆలయ సంబంధిత ఈశాన్య గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణపతి ఉపనిషత్తులతో అబిషేకం హరతి మంత్రపుష్పం కార్యక్రమాలు నిర్వహించారు. దేవస్థానం ట్రస్ట్ బోర్డు అధ్యక్షులు జక్కు రవీందర్, వేదపండి తులు పాలెపు ప్రవీణ్ కుమార్ శర్మ , స్థానిక వేదపండితులు మధు రామ శర్మ ,కాకెరి గోపాల్‌శర్మ,జనుమంచి రాములు శర్మ ,అర్చకులు విశ్వనాథ శర్మ, బొజ్జ సంతోష్ కుమార్,బొజ్జ రాజగోపాల్, ద్యావళ్ల సాయి కుమార్ , దేవస్థానం దర్మకర్తల మండలి సభ్యులు గుడ్ల రవీందర్, రాపర్తి సాయికిరణ్, స్తంభం కాడి గణేష్ , అదిక సంఖ్యలో భక్తులు గ్రామస్థులు పాల్గొన్నారు.

# పేదలందరికి పక్కా ఇళ్ళు నిర్మిస్తాం

**-ప్రతి పల్లెను అభివృద్ధి చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం**

**-మాది మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం**

**-కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు**



**చురకలు ప్రతినిధి,మెట్‌పల్లి, సెప్టెంబర్ 10 :** రాష్ట్రంలోని ప్రతి పల్లెను అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు అన్నారు.మండలంలోని కోనరావుపేట గ్రామం లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాని,నూతన గ్రామ పంచాయతీ స్థలంని అయన బుధవారం పరిశీలించారు.అనంతరం కోనరావుపేట గ్రామంలోఅనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబ సభ్యులను, ఇటీవల కాలంలో మరణించినటువంటి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ ఎన్నడు లేనివిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేస్తుందని తెలిపారు.పేదల సంక్షేమమామే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి ఇళ్ళు లేని ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంకు శ్రీకారం చుట్టి నియోజక వర్గంకు 3500 ఇళ్లను మంజూరు చేసాడని కొనియాడారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం అక్కడక్కడా ఇళ్ళు ఇచ్చి చేతులు దులుపు కున్నారే తప్ప పెదాలను పట్టించుకున్న పాపాన పోలేదు అన్నారు.ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు మారు గంగారెడ్డి, మారు సాయి రెడ్డి, భూమేష్, గంగారెడ్డి పరంధామ్ తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శప్రాయం

**చురకలు ప్రతినిధి కోరుట్ల, సెప్టెంబర్ 10 :** తెలంగాణ చరిత్రలో అనుగారిన వర్గాల ఆత్మగౌరవం, ధైర్యం, పోరాటానికి ప్రతీకగా నిలిచిన విప్లవ వీరనారి చాకలి ఐలమ్మ నేటి తరానికి ఆదర్శప్రాయమని సిపిఐ జిల్లా కార్యదర్శి చిన్న విశ్వనాథం, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు సుతారి రాములు పేర్కొన్నారు.కోరుట్ల డివిజన్ కేంద్రంలోని చిట్యాలలో బుధవారం ఆమె వర్ధంతి సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.నేతలు మాట్లాడుతూ చాకలి ఐలమ్మ 1919 సెప్టెంబర్ 26న వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కిష్టాపురం గ్రామంలో జన్మించి, 1995 సెప్టెంబర్ 10న మృతి చెందారని గుర్తుచేశారు.చిన్న వయసులోనే వివాహం అయ్యి, కుటుంబ పోషణలో కష్టాలు ఎదుర్కొన్నారని తెలిపారు. 1940-44 మధ్యలో భూస్వాముల అణచివేతకు ఎదిరించి, కౌలు రైతాంగ పోరాటంలో ముందుండి పోరాడారని



వివరించారు.ఆమె ధైర్యసాహసమే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి నాంది పలికిందని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కమ్యూనిస్టు పార్టీ నేతలు చింతా భూమేశ్వర్, ఎండి ముక్రం, ఎం.ఎం. రాధా, పోశయ్య, మహ్మద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే



**చురకలు ప్రతినిధి,మెట్‌పల్లి మండలం బండలింగపూర్ సెప్టెంబర్ 10 :** చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా మెట్ పల్లి మండలం బండలింగపూర్ గ్రామంలో ఐలమ్మ విగ్రహన్ని ఆవిష్కరించిన కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ తెలంగాణ చరిత్రలో అణగారిన వర్గాల ఆత్మగౌరవం, ధైర్యం, పోరాటానికి ప్రతీకగా నిలిచిన విప్లవ నారి చాకలి ఐలమ్మ అని తెలిపారు.భూస్వాముల అణచివేతకు ఎదురొడ్డి, రైతుల హక్కుల కోసం నిర్భయంగా పోరాడిన ఆమె వీరోచిత గాథ ఎప్పటికీ మరువలేనిదని సమానత్వం, న్యాయం కోసం ఆడపిల్ల కూడా అణగరలేదని నిరూపించిన అరుదైన యోధురాలని.చాకలి ఐలమ్మ జీవితం నేటి తరానికి ఆదర్శమని..సమాజంలో సమానత్వం నెలకొల్పడం, బలహీన వర్గాల కోసం ఐలమ్మ పోరాటం మనకు ఎల్లప్పుడూ ప్రేరణనిస్తుంది" అని అన్నారు.చాకలి ఐలమ్మ ఆత్మస్ఫూర్తి తరతరాలకు వెలుగునిచ్చే జ్యోతి కావాలని తెలిపారు.

## చాకలి ఐలమ్మకు ఘన నివాళులు




**చురకలు ప్రతినిధి,మెట్‌పల్లి, సెప్టెంబర్ 10 :** చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా మెట్ పల్లి పట్టణంలోని పాత బస్టాండ్ లో గల చాకలి ఐలమ్మ గారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు ఘన నివాళులు అర్పించిన వ్యవసాయ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ గారు మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబోదీన్ పాషా యూత్ నాయకులు కోర రాజకుమార్ కోట మహేష్ రాకేష్ తదిరులను పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలను సందర్శించిన మున్సిపల్ కమిషనర్,ఆర్‌డి ఓ



**చురుకలు ప్రతినిధి,మెట్‌పల్లి,సెప్టెంబర్ 10 :** మెట్‌పల్లిలోని 11వ వార్డు 12వ వార్డులో ఉన్నటువంటి 1,మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల 2, తెలంగాణ మైనార్టీ సోషల్ వెల్ఫేర్ స్కూల్ అండ్ కాలేజ్ బాయ్స్ 3,మహాత్మ జ్యోతిబాపూలే తెలంగాణ బ్యాక్వర్డ్ క్లాసెస్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్ అండ్ కాలేజ్ బాయ్స్ బీర్పూర్ మూడింటిని ఆర్డీవో ఎన్ శ్రీనివాస్ మరియు మున్సిపల్ కమిషనర్ టి మోహన్ సంయుక్తంగా కలిసి ఫుడ్ మెనూ, క్లాస్ రూమ్స్, బాత్రూమ్స్,కిచెన్ రూమ్స్, స్టోర్ రూమ్స్,వాటర్ ఫెసిలిటీ, పరిశీలించి ప్రిన్సిపాల్ ద్వారా వివరాలు అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తిరుపతి, ఎండి జుబేర్, సంతోషి, ముజీబ్ అధికారులు పాల్గొన్నారు.

## తుది ఓటర్ జాబితాలు ప్రదర్శన



**చురకలు విలేకరి, కోరుట్ల, సెప్టెంబర్ 10 :** కోరుట్ల మండలం లోని 15 గ్రామాలకు సంబంధించిన ఎంపీటీసీ/జడ్పీటీసీ ఎన్నికల తుది ఓటర్ జాబితాలు పోలింగ్ స్టేషన్‌ల జాబితాలను పోలింగ్ స్టేషన్ వారీగా సిద్ధం చేసి,మండలంలోని అన్ని గ్రామాలలోని గ్రామ నోటీసు బోర్డులు మండల పరిషత్ కార్యాలయ నోటీసు బోర్డుపై అధికారికంగా ప్రకటించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వి. రామకృష్ణ తో పాటు మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపరాష్ట్రపతిగా రాధాకృష్ణన్ ఎన్నిక పట్ల సంబరాలు

**చురకలు విలేకరి, జగిత్యాల, సెప్టెంబర్ 10 :** భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా కేంద్రంలో బుధవారం సంబరాలు నిర్వహించారు. నేషనల్ డెమొక్రటిక్ అలయెన్స్ (ఎన్డీఏ) తరఫున పోటీ చేసిన చంద్రపురం పొన్నుస్వామి రాధాకృష్ణన్ ఉప రాష్ట్రపతి గా ఎన్నికైన సందర్భంగా స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ ఏ సి ఎస్ రాజు మాట్లాడుతూ ఇండియా కూటమి పక్షాల ఉమ్మడి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్రెడ్డిపై ఆయన ఘన విజయం సాధించడం శుభపరిణా



మమన్నారు. రాధాకృష్ణన్ 452 ఓట్లు సాధించగా జస్టిస్ సుదర్శన్రెడ్డి 300 ఓట్లు పొందారని, ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన రాధాకృష్ణ ప్రజాజీవితంలో దశబ్దాల గొప్ప అనుభవం దేశ పురోగతికి గణనీయంగా దోహదపతుం దన్నారు. విజయవంతమైన, ప్రభావవంత మైన పదవీకాలం కోసం మీకు మా భారత్ సురక్ష సమితి తరఫున శుభా కాంక్షలు తెలియజేస్తున్నామని రాజు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపెల్లి కాశినాథం ,జిల్లా కార్యదర్శి సింగం గంగాధర్ ,చిట్ల గంగాధర్ ,మాజీ కౌన్సిలర్ అరవ లక్ష్మి ,గంద్ర ప్రసాద్ రావు ,మ్యన మహేష్ ,వేముల పోచమల్లు,నరెందుల శ్రీనివాస్, వేముల దేవరాజం ,ఎడమల వెంకట్ రెడ్డి , అనపురం శ్రీధర్ ,గాధాసూ భూమన్న,బండారి మల్లికార్జున్ ,వీరన్న ,కొత్తకొండ బాలన్న,విఠల్ ,సిరిపురం గంగారం,పరకుశం నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మెడికల్ క్యాంపు



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ (10) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి వ్యక్తిగత పరిశుభ్రత తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## పక్కాగా పంటల వివరాలు సేకరణ



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం సెప్టెంబర్ (10) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని గోధుర్,తిమ్మాపూర్,తిమ్మాపూర్ తండా, యామాపూర్,ఫకిర్ కొండాపూర్ ,వేములకుర్తి,మూలరాంపూర్, ఎర్దండి, కోమటి కొండాపూర్, వర్షకొండ, కోజన్ కోత్తుర్, కేశాపుర్, డబ్బా, ఎర్రాపూర్, అమ్మకపేట్, ఇబ్రహీంపట్నం గ్రామాలలో బుధవారం ఇబ్రహీంపట్నం వ్యవసాయ అధికారి ఆకు రాజ్ కుమార్ ఆదేశాల మేరకు ఏఈవోలు గ్రామాల వారిగా రైతులకు సంబంధించిన వ్యవసాయ భూముల్లోకి నేరుగా వెళ్లి ఫోటోలను తీసి పంటల నమోదు చేశారు ఈ కార్యక్రమంలో ఏఈవోలు రవళి, వినోద్,సాయికృప,సాగర్ ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం



**చురకలు విలేకరి, రాయికల్, సెప్టెంబర్ 10 :** రాయికల్ పట్టణం శివాజీ వాడకు చెందిన మోటకాడి రాజారాం కుమార్తె భర్త నటరాజ్ అనారోగ్యంతో మృతి చెందగా కుటుంబ సభ్యులకు శివాజీ రైతు యువజన,సంఘమిత్ర యూత్ సభ్యులు 66 వేల500 రూపాయల ఆర్థిక సాయాన్ని పిల్లల పేరు మీద డిపాజిట్ చేసి బుధవారం అందించారు. ఈ కార్యక్రమంలో శివాజీ రైతు యువజన,సంఘమిత్ర సంఘం అధ్యక్షులు కుర్మ సుదర్శన్ రెడ్డి,జిల్లాల సుధాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ తురగ శ్రీధర్ రెడ్డి,సభ్యులు పాతూరి సురేష్ రెడ్డి, పాలడుగు అనిల్ రెడ్డి, కొయ్యడి మనోజ్ రెడ్డి, బేతి సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పోటీ పరీక్షలతో విద్యార్థుల మేధాశక్తి వృద్ధి



**చురకలు విలేకరి, రాయికల్, సెప్టెంబర్10 :** విద్యార్థులకు పోటీ పరీక్షలు నిర్వహించడం ద్వారా మేధాశక్తి వృద్ధి అవుతుందని ప్రధానోపాధ్యాయులు కాపు శ్రీనివాస్ అన్నారు. బుధవారం రాయికల్ బాలుర పాఠశాలలో శ్రీ సత్యసాయి సేవా సంస్థలు తెలంగాణ ఆధ్వర్యంలో 8,9,10వ తరగతి విద్యార్థులకు పరిపూర్ణ జీవనమునకు మార్గం అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. మొదటి ,ద్వితీయ,తృతీయ విద్యార్థులను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి సేవా సంస్థ కన్వీనర్ బట్టు రాజేందర్,ఉపాధ్యాయులు జె.రాజేశం,పి.రాజశేఖర్,ఎ.పద్మ,చెరుకు మహేశ్వర శర్మ,గుండెటి తరంగిణి ఎ.రజిత, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా సంకష్టహర చతుర్థి పూజలు



**చురకలు విలేకరి, ధర్మపురి, సెప్టెంబర్ 10 :** ధర్మపురి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి అనుభంద దేవాలయం అయిన శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో గల గణపతికి సంకటహర చతుర్థి గణపతి ఉపనిషత్‌లతో అభిషేకం హారతి మంత్రపుష్పం కార్యక్రమములు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు జక్కు రవీందర్ , వేదపండితులు పాలెపు ప్రవీణ్ కుమార్ శర్మ , స్థానిక వేదపండితులు మధు రామ శర్మ , కాకెరి గోపాల్ శర్మ , జనుమంచి రాములుశర్మ , అర్చకులు విశ్వనాథ శర్మ బొజ్జ సంతోష్ కుమార్ , బొజ్జ రాజగోపాల్ ద్యావళ్ల సాయికుమార్ , దేవస్థానం దర్మకర్తల మండలి సభ్యులు గుడ్ల రవీందర్, రాపర్తి సాయికిరణ్, స్తంభం కాడి గణేష్ , అదిక సంఖ్యలో భక్తులు గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనుల పురోగతిపై సమీక్ష




**చురకలు విలేకరి,కోరుట్ల, సెప్టెంబర్ 10 :** కోరుట్ల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ పనుల పురోగతిపై బుధవారం డిఆర్డిఓ రఘువరన్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ జాతరలో చేపట్టిన అన్ని పనులను వేగంగా పూర్తి చేయాలని ఆయా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వోదెల రామకృష్ణ, ఎంపీవో రాజశేఖర్, ఏపీవో మమత, ఇ జి ఎస్ సిబ్బంది, వివిధ గ్రామాల కార్యదర్శులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన జువ్వాడి నర్సింగ్ రావు

**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , సెప్టెంబర్ 10 :** కోరుట్ల నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు వారి స్వగృహం జువ్వాడి భవన్లో మెట్ పల్లి పట్టణ మండలానికి సంబంధించిన ముఖ్యమంత్రి సహాయనిధికి సంబంధించిన 7 లక్షల 33 వేల రూపాయల విలువ గల 19 చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో మెటుపల్లి పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చేర్మన్ అంజిరెడ్డి, 7వ వార్డు ఇంచార్జ్ అబ్దుల్ జాకీర్, పట్టణ కాంగ్రెస్ పార్టీ వార్డు ఇంచార్జ్ లు, వివిధ గ్రామాల సర్పంచ్ లు, లక్ష్మణ్, భారత్ మరియు ఇతర కార్యకర్తలు పాల్గొనారు.

## చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు



**చురకలు విలేఖరి,మల్లాపూర్ సెప్టెంబర్ 10 :** మండలంలోని వివి రావు పేట రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బుధవారం వేంపల్లి లో స్థానిక చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ..భూ పోరాటానికి నాంది పలికిన మహిళ చైతన్యానికి ప్రతీకగా నిలిచిన చాకలి ఐలమ్మ జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని ఆమె చేసిన సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి బీట్ల నరేష్, నాయకులు మచ్చులదశరెడ్డి,నూనె,వంశీ,రజక సంఘ సభ్యులు కండెల నాగేష్, ఆరెల్లి నరేష్, రాగేల్లి రాజేశం, గొల్లపల్లి రంజిత్, ఆరెల్లి చిన్న భూమయ్య, కండెల చిన్న కాశన్న, ఆరేల్లి సంజీవ్, రజక మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## తుది ఓటర్ జాబితాలు ప్రదర్శన



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం సెప్టెంబర్ (10) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని ఆయా గ్రామాలలో ముసాయిదా ఓటర్ తుది జాబితాను బుధవారం విడుదల చేశారు. పోలింగ్ స్టేషన్‌ల జాబితాలను పోలింగ్ స్టేషన్ వారీగా సిద్ధం చేసి, మండలంలోని అన్ని గ్రామాలలోని గ్రామ నోటీసు బోర్డులు మండల పరిషత్ కార్యాలయ నోటీసు బోర్డుపై అధికారికంగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మహమ్మద్ సలిం, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు,మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాల్లో చాకలి ఐలమ్మ వర్ధంతి



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం సెప్టెంబర్(10) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి,బర్దిపుర్,డబ్బ, ఇబ్రహింపట్నం, వర్షకోండ,ఎర్దండి గ్రామలలో బుధవారం చాకలి ఐలమ్మ 40 వ వర్ధంతి వేడుకలు జరిగాయి. గ్రామలలోనీ ఐలమ్మ విగ్రహం వద్ద రజక సంఘ సభ్యులు వర్ధంతి నిర్వహించారు. అనంతరం మాట్లాడుతు తెలంగాణ గడ్డపై భూమికోసం ,భుక్తి కోసం విముక్తి కోసం, ఓ మాగువ మీరు చూపిన తెగువ ప్రతి బిడ్డకు స్ఫూర్తిదాయకమని,సాయుదపోరటం లో ఐలమ్మ స్ఫూర్తి తో ఇప్పటి యువత ముందుకునడవలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దొరలకు ఎదురొడ్డి పోరాటం చేసిన వీరవనిత చాకలి ఐలమ్మ

**-బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య,తెలంగాణ ఉద్యమనాయకులు అందె సుభాష్,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట సెప్టెంబర్ 10 :** అనాటి పరిస్థితుల్లో దోరలకు పెత్తందారులకు ఎదురొడ్డి పోరాటం చేసిన తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ పలువురికి ఆదర్శం అని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య,ఏఎంసి చైర్మన్ షేక్ సాబేరా బేగం గౌస్,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య తెలంగాణ ఉద్యమనాయకులు అందె సుభాష్ లన్నారు.ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ విగ్రహానికి వర్ధంతి సందర్భంగా రజక సంఘం వివిధ పార్టీల నాయకులు పూలమాలలు వేసి ఆమెకు నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య మాట్లాడుతూ ఆనాడు భూస్వాములను పెత్తందారుల ను ఎదిరించి తెలంగాణ వీరవనిత ధీరవనిత చాకలి ఐలమ్మ తాడిత పిడిత వర్గాల కోసం పోరాడి తమ భూములు తమకే కావాలని మేం పండించిన పంట మాకే కావాలని పీడిత వర్గాల తరపున పోరాడి అన్యాయాన్ని ఎదిరించిన తెలంగాణ వీరవనిత ధీరవనిత చాకలి ఐలమ్మ అని ఆయన కొనియాడారు.ఏఎంసీ చైర్మన్ షెక్ సాబేరాబేగం మాట్లాడుతూ చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న అందరికీ ఆమె కృతజ్ఞతలు తెలిపారు, బ్లాక్ కాంగ్రెస్పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య మాట్లాడుతూ ఆనాడు దొరలను గడగడలాడించిన వీరవనిత చాకలి ఐలమ్మ అని అన్నారు.ఆమే ఆశయాలను తెలంగాణ బిడ్డలందరు కొనసాగించాలన్నారు.తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ వర్ధంతి జయంతి కార్యక్రమాలను ప్రభుత్వం అధికారికం గా నిర్వహించడం పట్ల తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.తెలంగాణ ఉద్యమకారుడు అందే సుభాష్ మాట్లాడుతూ పెట్టుబడిదారులు పెత్తందారులకు అనాటి పరిస్థితులకు వ్యతిరేకంగా విరోచితమైన పోరాటం చేసిన వీరవనిత ఐలమ్మ అన్నారు,ఆమె స్ఫూర్తితో ఈనాడు సమాజమంతా కూడా ప్రశ్నిస్తుందన్నారు.ఈ కార్యక్రమం రజక సంఘం మండల అధ్యక్షులు కంచర్ల నరసింహులు ఆధ్వర్యంలో జరిగిందిఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి, ఏఎంసి వైస్ ప్రెసిడెంట్ గుండాడి రాంరెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి మాజీ ఏఎంసీ చైర్మన్ కొండ రమేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వంగ గిరిధర్ రెడ్డి పందిల్ల లింగం గౌడ్ బండారి బాల్రెడ్డి ,నంది కిషన్ మేగి నర్సయ్య గంట కార్తీక్ గౌడ్, పుల్లయ్య గారి తిరుపతి గౌడ్ గంట బుచ్చ గౌడ్, ఎలగందుల నరసింహులు చెన్ని బాబు అంతేర్పుల గోపాల్,మెండే శ్రీనివాస్ యాదవ్,రాజేష్,మాజీ ఏఎంసీ డైరెక్టర్ పెద్దూరి కిష్టయ్య,రజక సంఘం ప్రతి నిధులు గొల్లపల్లి సురేష్ పాల్గొని చాకలి ఐలమ్మకు నివాళులర్పించారు.

# పని ప్రదేశాల్లో లైంగిక వేధింపుల చట్టం ఉల్లంఘిస్తే చర్యలు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ సెప్టెంబర్ 10 :** సుల్తానాబాద్ కార్యాలయంలో మున్సిపల్ సిబ్బందికి అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత కేంద్ర కోఆర్డినేటర్ దయా అరుణ మాట్లాడుతూ మహిళ హక్కులు , చట్టాలు పై అవగాహన కల్పించడం జరిగింది. లింగ వివక్షత లేకుండా మహిళా సాధికారిత కేంద్ర దిశగా ముందుకు సాగాలని, బేటి బచావో బేటి పడావో ముఖ్య ఉద్దేశం, ఐ సి పి ఎస్ సిబ్బంది పి. నిర్మల మరియు డి. వెంకటస్వామి మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత, బాల్య వివాహాలను అరికట్టాలని, మాదకద్రవ్యాల నివారణ, పోక్సో చట్టం గురించి తెలియజేశారు. చైల్డ్ లైన్ సిబ్బంది రమాదేవి, కల్పన మాట్లాడుతూ పి సి పి ఎన్ డి టి చట్టం, మెన్స్ట్రువల్ హైజీన్, సైబర్ నేరాల గురుంచి, గృహ హింస చట్టం, పని ప్రదేశాల్లో లైంగిక వేధింపుల చట్టం, అంగన్వాడీ సేవలు, హెల్ప్ లైన్ నెంబర్స్, సఖి కేంద్రం సేవలు, షి టీం సేవలు మరియు మహిళలకు లబ్ధి చేకూరే కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాల గురించి అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట సెప్టెంబర్ 10 :** మానేరు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో,అశ్విని హాస్పిటల్స్ సౌజన్యంతో అడవి పదిర గ్రామపంచాయతీ ఆవరణలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో ఐఎంఐ ప్రెసిడెంట్ డాక్టర్ శ్రీనివాస్, సెక్రెటరీ డాక్టర్ జి అభినయ్, చింతోజు భాస్కర్, డాక్టర్ సురేంద్రబాబు పిల్లల వైద్య నిపుణులు, డాక్టర్ సాయి సుప్రియ స్త్రీల వైద్య నిపుణులు, డాక్టర్ చైతన్యశ్రీ మరియు డాక్టర్ నాగార్జున కిడ్నీ వైద్య నిపుణులు గార్లు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి తగిన సూచనలు మందులు ఇవ్వడం జరిగింది.ఇట్టి వైద్య శిబిరంలో 100కు పైచిలుకు గ్రామ ప్రజలు వైద్య సేవలు వినియోగించుకున్నారు.

# ఆపన్నులకు అభయస్తంగా సీఎంఆర్ఎఫ్



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ సెప్టెంబర్ 10 :** మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి ఆరోగ్యశ్రీ వర్తించని వారికి సీఎంఆర్ఎఫ్ కొండంత అండగా ఉంటుందని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. బుధవారం మానకొండూర్ మండల పరిషత్ సమావేశమందిరంలో మండలానికి చెందిన 100 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రైవేటు ఆస్పత్రుల్లో చికిత్స పొందిన వంద మందికి 19వ విడతలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 33.31 లక్షల రూపాయలు మంజూరు కాగా, వాటిని చెక్కుల రూపంలో అందజేస్తున్నట్టు చెప్పారు.మానకొండూర్ మండల అభివృద్ధి అధికారి వరలక్ష్మి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి,పార్టీ నాయకులు ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, రామిడి శ్రీనివాస్ రెడ్డి, బండి మల్లేశం,రామిడి తిరుపతి,తాళ్లపల్లి నరేశ్, మడుపు ప్రేమ్ కుమార్, కోండ్ర సురేష్, ఇర్ఫాన్,కనకం అశోక్,వాల అంజుత్ రావు, గొల్లెన కొమురయ్య, సాయిరి దేవయ్య,కానిగంటి మల్లికార్జున్,కనకం కుమార్, మాతంగి సహదేవ్,ఎన్ బాపురావు, ఏగోళం శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బియ్యం వితరణ చేసిన మాజీ కౌన్సిలర్ కల్లూరి రాజు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట సెప్టెంబర్ 10 :** సిరిసిల్ల పట్టణానికి చెందిన నిరుపేద చేనేత కుటుంబానికి చెందిన దూస రాకేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు.ఈ సందర్భంగా 36వ వార్డు మాజీ కౌన్సిలర్ కల్లూరి రాజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ తన వంతు సహాయంగా బుధవారం 50 కిలోల బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమంలో గడ్డం వెంకటేష్,ఆకుల సత్యనారాయణ, కొక్కుల నర్సయ్య, అడిగొప్పుల దేవదాస్,దూస ఎల్లప్ప, జగిత్యాల మల్లేశం, సిరిగిరి శేఖర్,గాజెంగి అశోక్, శివరాత్రి రమేష్, గోక లక్ష్మిరాజం,గుంటుక మునేశ్వర్, గోక సురేష్ మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# సభ్యత్వ నమోదు పూర్తి

**-సభ్యత్వాలు పూర్తిచేసి రాష్ట్ర అధ్యక్షునికి అందచేసిన కూర సురేష్ పటేల్**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 10 :** మున్నూరు కాపు సంఘం తెలంగాణ సభ్యత్వం రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల నియోజకవర్గంలో మొట్ట మొదటగా 100 సభ్యత్వం పూర్తి చేసి సభ్యత్వం రుసుము 10,000/ రూపాయలు రాష్ట్ర కార్యాలయములో రాష్ట్ర కార్యనిర్వాహన కార్యదర్శి కూర సురేష్ పటేల్ రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుటం పురుషోత్తమ రావు పటేల్ కు బుధవారం అందచేసారు.ఈ సందర్బంగా రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుటం పురుషోత్తమ రావు పటేల్ సురేష్ పటేల్ను అభినందించారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు బండి పద్మ పటేల్ గంబీరావుపేట మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు సిరిపురం రవి పటేల్,జనం సాక్షి రిపోర్టర్ పల్లె శ్రీనివాస్ పటేల్,వాసలా రామచంద్రం పటేల్,కొట్టే వెంకటేష్ పటేల్, కమాటం శ్రీ లత పటేల్, శైలజ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సత్యసాయి రాష్ట్ర స్థాయి వ్యాసరచన పోటీలు

**-విజయవంతం చేసిన విద్యార్థులకు, పాఠశాల యజమాన్యానికి కృతజ్ఞతలు- నూక రమేష్**



**చురకలు ప్రతినిధి కమాన్పూర్ సెప్టెంబర్ 10 :** శ్రీసత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో రామగిరి మండలం లోని పలు విద్యాసంస్థల్లో 'తెలంగాణ రాష్ట్రస్థాయి వ్యాసరచన పోటీలు - 2025'లను శ్రీ సత్యసాయి సేవా సమితి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పి.వెంకటస్వామి, గోదావరిఖనిలోని 8వ కాలనీ శ్రీ సత్యసాయి సేవా సమితి కన్వీనర్ నూక రమేష్ ఆధ్వర్యంలో ఉచిత ప్రవేశంతో నిర్వహిస్తున్న ఈ పోటీలకు 8, 9, 10వ తరగతి పాఠశాల స్థాయి విద్యార్థులకు "కృతజ్ఞత -పరిపూర్ణ జీవనమునకు మార్గం" అనే అంశంపై నిర్వించగా అనేక మంది విద్యార్థులు పాల్గొన్నారు,వీటిలో జిల్లా,రాష్ట్రస్థాయిలో ఎంపిక చేసిన మొదటి ముగ్గురు విజేతలకు ప్రశంసా పత్రాలతోపాటు బహుమతులు ఇవ్వనున్నట్లు తెలిపారు.అలాగే రాష్ట్రస్థాయిలో మొదటి బహుమతి వచ్చిన వారికి స్వర్ణ పతకంతో సత్కరించనున్నట్లు వెల్లడించారు.

# యూరియా అందించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ సెప్టెంబర్ 10 :** యూరియా అందించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఇరికిల్ల రాజనర్సయ్య ఆరోపించారు.బహుజన్ సమాజ్ పార్టీ పెద్దపల్లి జిల్లా స్థాయి సమీక్ష సమావేశం బుధవారం పెద్దపల్లి జిల్లా కార్యాలయం లో నిర్వహించడం జరిగింది.ఈసమావేశానికి ముఖ్యఅతిథిగా బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు ఇరుకుల్ల రాజనర్సయ్య హాజరయ్యారు.సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతు పార్టీ నిర్మాణపనివిధానం సెక్టార్,బూత్ స్థాయి కమిటీల ఏర్పాటు కోసం నాయకులు నియోజకవర్గల వారీగా కార్యాచరణ రూపొందించి పార్టీని బలోపేతం చేయాలని అన్నారు. దొరలకు భూస్వాముల ఆగడాలకు వ్యతిరేకంగా పోరాడిన పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాలవేసి పార్టీ నాయకులందరు నివాళులు అర్పించారు.చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో బహుజనులు అగ్రకుల రాజకీయ పార్టీలను గద్దెదించాలని అగ్రకుల పార్టీలు ప్రజలకు మోసపూరిత హామీలిచ్చి ప్రజలను అరకోసా పెడుతున్నారని రైతులకు సరైన సమయంలో



యూరియా అందించడంలో కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వలు పూర్తిగా విఫలం చెందయని అన్నారు.లిప్రభుత్వ విద్య, వైద్య రంగాలను నిర్వీర్యంచేసి పేదప్రజలను ఆర్థికంగా,ఆరోగ్యంగ దెబ్బతినెల కాంగ్రెస్ పాలనసాగుతుందని రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజలను నిలువునా ముంచారని గతంలో బిఆర్ ఎస్ ప్రభుత్వంనికి కాంగ్రెస్ ప్రభుత్వనికి తేడాలేదని అగ్రకుల పాలనలో బహుజనులకు న్యాయం జరగదని బీజేపీ,బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీల మీదున్న భ్రమలనువొదిలి రాజకీయ అధికారం కోసం బహుజనులు బిఎస్పీని అధికారంలోకి తేవాలని అన్నారు.ఈసమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు నర్ల గోపాల్ యాదవ్ ,ప్రధాన కార్యదర్శి కాంపెల్లి బాబు ,మంథని అసెంబ్లీ ఇంచార్జి జనగామ రవికుమార్ ,పెద్దపల్లి అసెంబ్లీ అధ్యక్షుడు బొంకురి దుర్గయ్య ,రామగుండం అసెంబ్లీ అధ్యక్షుడు జనగామ లింగయ్య ,రామగుండం ప్రధాన కార్యదర్శి మారపెల్లి రవికుమార్ ,పెద్దపల్లి ప్రధాన కార్యదర్శి సాతురి అనిల్ సుల్తానాబాద్ మండల అధ్యక్షుడు బోయిని రంజిత్ , నాయకులు ఇరుగురాల సదానందం కోటపర్తి చంద్రశేఖర్ పాల్గోన్నారు.

# నేడు నియోజకవర్గంలో శ్రీధర్ బాబు పర్యటన

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (మంథని) సెప్టెంబర్ 10 :** మంథని నియోజక వర్గంలో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గురువారం పర్యటించనున్నారు. ఉదయం 9:30 గంటలకు శ్రీపాద కాలనీ వద్ద 80లక్షలతో నిర్మించబోతున్న నూతన ట్రాన్స్ఫార్మర్ రిపేర్ సెంటర్కు శంకుస్థాపన చేయనున్నారు.10 గంటలకు మున్సిపాలిటీలోని గర్ల్స్ పాఠశాలలో టీచర్ ఫర్ చేంజ్ మంచు లక్ష్మీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డిజిటల్ తరగతులను ప్రారంభించనున్నారు. మధ్యాహ్నం 12గంటలకు మంథని క్యాంపు కార్యాలయంలో ఫార్చ్యూన్ రమ వారి విద్యార్థులకు బుక్స్ మరియు



బ్యాగ్స్ మంత్రి చేతుల మీదుగా అందజేయనున్నారు.క్యాంపు కార్యాల యంలో 12:30 గంటలకు మంథని రామగిరి కమాన్ పూర్ 2005 ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు మంజూరి పత్రాలను అందజేయనున్నారు.మధ్యాహ్నం 2 గంటలకు ముత్తారం మండలంలోకి దర్యాపూర్ వద్ద రెండు కోట్ల80 లక్షలతో నిర్మించబోతున్న ధర్యాపూర్ సబ్స్టేషన్ మరియు రెండు కోట్ల 20 లక్షలతో నిర్మించబోతున్న పోతారం సబ్స్టేషన్ చేయ నున్నారు. రెండున్నర గంటలకు ముత్తారం తహసీల్ కార్యాలయం వద్ద 18 కళ్యాణ లక్ష్మి చెక్కులు ఇందిరమ్మ మోడల్ హౌస్ ప్రారంభోత్సవం 20 లక్షలతో జిల్లెల్లపల్లిలో గ్రామపంచాయతీ కార్యాలయం 12లక్షలతో లక్కారం అంగన్వాడి భవనం శంకుస్థాపన చేయనున్నారు.డిఎంఎఫ్‌టి నిధులనుండి ముత్తారం మండలంలోని పలు పాఠశాలలో అంగన్వాడి సెంటర్లను రెండు కోట్ల 80 లక్షల పనులను శంకుస్థాపన చేయనున్నారు.మధ్యాహ్నం మూడు గంటలకు ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామంలో మొట్ట మొదటి సారిగా ఏఐ కంప్యూటర్ ల్యాబ్ శ్రీధర్‌బాబు ప్రారంభం చేయనున్నారు ఉపాధ్యాయులకు విద్యార్థులకు ఎల్ఎంఎస్ బుక్స్ పంపిణీ చేయడం జరుగుతుందని శ్రీధర్‌బాబు వ్యక్తిగత సహాయకులు ఆకుల చంద్ర శేఖర్ తెలిపారు. శ్రీరాంపూర్ గ్రామంలో టీ ఫైబర్ సిఎస్ఆర్ ద్వారా గ్రామానికి సీసీటీవీ ప్రారంభోత్సవం చేయనున్నారు.ఇందిరమ్మ ఇండ్ల పత్రాలను మంత్రి చేతుల మీదుగా ఉన్నట్లు శేఖర్ పేర్కొన్నారు.

# బీసీల ఆత్మబంధువు కాంగ్రెస్సే : కాంగ్రెస్ నేత వొడితల ప్రణవ్


**-హైదరాబాదులో కాంగ్రెస్ పార్టీ సమావేశానికి హాజరైన ప్రణవ్**

చురకలు ప్రతినిధి హుజురాబాద్ సెప్టెంబర్ 10 : బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ 50 ఏళ్లుగా కృషి చేస్తోందని హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వొడితల ప్రణవ్ అన్నారు.ఈ నెల 15న కామారెడ్డి లో జరగనున్న బీసీల విజయోత్సవ సభ ఏర్పాట్ల గురించి హైదరాబాదులోని టూరిజం ప్లాజాలో బుధవారం జరిగిన సన్నాహక సమావేశానికి ప్రణవ్ పూర్వ కరీంనగర్ జిల్లా ఎమ్మెల్యేలతో పాటు హాజరయ్యారు.ఈ సమావేశానికి మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిల్ల శ్రీధర్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దళితులకు బడుగు బలహీన వర్గాలకు.. మొదటినుండి తమ పార్టీ అండగా నిలిచింది అన్నారు. దళితుల సంక్షేమం కోసం నాడు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేసిందని,



దళితుల కాలనీలను నిర్మించిన ఘనత కాంగ్రెస్ పార్టీదని కొనియాడారు. నెహ్రూ ఇందిరాగాంధీ రాజీవ్ గాంధీ హయాంలోనే బడుగు బలహీన వర్గాలను పైకి తీసుకురావడానికి బాటలు వేసారని గుర్తు చేశారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని ఇందుకోసం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించారని తెలిపారు. స్థానిక ఎన్నికల్లో 42 శాతం టికెట్లు కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఇవ్వడానికి సిద్ధమైందని అన్నారు. కేంద్రాల్లో ఉన్న బిజెపికి చిత్తశుద్ధి ఉంటే కాంగ్రెస్ పార్టీ ప్రతిపాదించిన 42% రిజర్వేషన్లను ఆమోదించాలని ప్రణవ్ సవాల్ చేశారు. బీసీల కోసం కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కృషిని వారు గుర్తించాలని కోరారు. హుజురాబాద్ నియోజకవర్గం లో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలను కాంగ్రెస్ పార్టీ గెలుచుకుంటుందని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అంతర్గత విభేదాలతో సతమతం అవుతుందని, ఇక ఆ పార్టీని ప్రజలు విశ్వసించరని అన్నారు. బడుగు బలహీన వర్గాల సమస్యలను పరిష్కరించడంలో బీజేపీ ఘోరంగా విఫలమైందని ఆయన ఆరోపించారు. కేవలం కులాలను మతాలను రెచ్చగొట్టి బిజెపి పబ్బం గడుపుకోవాలని అనుకుంటుందని, కానీ ప్రజలు వాస్తవాలను గుర్తిస్తున్నారని రాబోయే కాలంలో ఆ పార్టీకి ప్రజలు గుణపాఠం చెప్తారని ప్రణవ్ స్పష్టం చేశారు. ఈ నెల 15 న కామారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే బీసీల విజయోత్సవ సభను పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. హుజురాబాద్ నుండి పెద్ద ఎత్తున బీసీ నాయకులు హాజరుకావాలని కోరారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునికి సన్మానం




**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట సెప్టెంబర్ 10 :** అల్మాస్పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో భౌతిక శాస్త్రం గా విధులు నిర్వహిస్తున్న నువ్వూరి దేవందర్ సర్వే పల్లి రాధాకృష్ణ జయంతి ఉపాధ్యాయ దినోత్సవ సందర్బంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు గా ఎన్నికై బాహుమతి పొందిన సందర్బంగా ఈ రోజు దేవేందర్ సార్ ని గ్రామ పుర ప్రముఖులు ఘనంగా పూల మాలలతో, శాలవాలతో ఘనంగా సన్మానించి. స్వీట్ లు పంపిణీ చేశారు. కార్యక్రమం లో పాఠశాల చైర్మన్ పందిళ్ళ శిరీష, ఏఎంసి . డైరెక్టర్ శెట్టిపల్లి బాలయ్య, మాజీ ఎంపీపీ. పిల్లి రేణుక, ఇంద్రారెడ్డి, కిషన్, బాలగౌడ్, సిరిసిల్ల సురేష్, గురుస్వామి శ్రీనివాస్,కోర్రి అనిల్,కృష్ణ హరి, పెద్దవేణి శ్రీనివాస్,ములిగే ప్రమోద్ శంకర్, అంజయ్య, పురప్రముఖులు, పాఠశాల ప్రాధానోపాధ్యాయులు కుమారస్వామి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తా

**-ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమురయ్య**




**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ సెప్టెంబర్ 10 :** రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తన వంతుగా కృషి చేస్తానని ఉపాద్యాయ ఎమ్మెల్సీ మల్క కొముురయ్య అన్నారు. పెద్దపల్లి మండలం అప్పన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలను బుధవారం ఆయన సందర్శించి, విద్యారంగ, ఉపాద్యాయ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ తాను చదువుకున్న అప్పన్నపేట పాఠశాల ఈ స్థాయికి తెచ్చిందని గుర్తు చేశారు. చదువుకున్న రోజుల్లో జరిగిన సంఘటనలను మననం చేసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులు మెరుగు పరచడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్తానని భరోసా ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్నవారు అనేక మంది ఉన్నత స్థానాలకు ఎదిగారని, విద్యార్థులు పట్టుదల,క్రమశిక్షణతో చదువుల్లో రాణించాలని పిలుపునిచ్చారు. విద్యారంగం పటిష్టానికి పని చేస్తానన్నారు.ఎమ్మెల్సీ ఎన్నికై మొదటిసారి తాను చదువుకున్న పాఠశాలకు రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్సీ కొమురయ్యను ఉపాద్యాయులు సన్మానించారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ సెప్టెంబర్ 10 :** చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా మన్నెం పల్లిలో నివాళులర్పించడం జరిగింది అధ్యక్షులు సానగొండ సంపత్ ఉపాధ్యక్షులు సానగొండ సది ప్రధాన కార్యదర్శి పోతుగంటి శ్రీనివాస్ సాన గొండ కనకయ్య సానగొండ నరసింహస్వామి సంపత్ అల్వాల రాజేశం సానగొండ కమలాకర్ పోతుగంటి శ్రీకాంత్ సాన గొండ లక్ష్మణ్ గంగిపల్లి అంజయ్య లక్ష్మణ్ తూముల శ్రీనివాస్ నాంపల్లి ఆంజనేయులు రాగుల శ్రీనివాస్ సుధాగోని శ్రీనివాస్ తదితరులు పాలుగొన్నారు.

# కోర్టు విధులు బహిష్కరించి న్యాయవాదులు నిరసన




**చురకలు విలేకరి, ధర్మపురి, సెప్టెంబర్ 10 :** ఇటీవల ఖమ్మం బార్ అసోసియేషన్ న్యాయవాది ఎండీ. జహీర్ అలీ మీద కొంతమంది వ్యక్తులు దాడి చేసి గాయపరచటాన్ని నిరసిస్తూ బుధవారం ధర్మపురి న్యాయవాదుల అసోసియేషన్ కోర్టు విధులను బహిష్కరించారు. ధర్మపురి న్యాయవాదుల అసోసియేషన్ ఉపాధ్యక్షులు బందెల రమేష్ మాట్లాడుతూ న్యాయవాదుల పై జరుగుతున్న వరుస దాడులను నిరసిస్తూ ధర్మపురి న్యాయవాదుల అసోసియేషన్ తీవ్రంగా ఖండిస్తున్నామని దాడి చేసిన వ్యక్తులపై వెంటనే కఠిన చర్యలు తీసుకొని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. న్యాయవాదుల హక్కులను కాపాడటానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే న్యాయవాదుల పరిరక్ష చట్టాన్ని అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మామిడాల శ్రీకాంత్ కుమార్, పూర్వ అధ్యక్షులు రౌతు రాజేష్, ఓరుగంటి చంద్రశేఖర్, కస్తూరి శరత్ కుమార్, కీర్తి, భూమి రమణ కుమార్, సాంబరాజుల కార్తీక్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## పరామర్శ



**చురకలు విలేకరి, జగిత్యాల, సెప్టెంబర్ 10 :** దుబాయ్ దేశంలో గుండెపోటుతో మృతి చెందిన సాంబారి స్వామి కుటుంబ సభ్యులను బుధవారం జగిత్యాల ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ నాయకులు పరామర్శించారు. దుబాయ్‌లో సాంబారు స్వామి గుండెపోటుతో మరణించగా, విషయం తెలుసుకున్న ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ కార్యదర్శి సైండ్ల రాజిరెడ్డి, గొల్లపల్లి మండల కన్వీనర్ మేడవరం నాగభూషణం మృతుని స్వగ్రామమైన బొంకూర్ గ్రామంలో కుటుంబ సభ్యులను కలిసి సాంబారు స్వామి మృతదేహాన్ని ఇండియాకు రప్పించడం గురించి ప్రయత్నాలు చేస్తున్నట్లు కుటుంబ సభ్యులకు వెల్లడించారు.

## మండల నూతన కమిటీ ఎన్నిక



**చురకలు విలేకరి, వెల్గటూర్, సెప్టెంబర్ 10 :** వెల్గటూర్ మండల రజక సంఘం నూతన కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రజక సంఘం మండల అధ్యక్షుడిగా మంచికట్ల శేఖర్, ఉపాధ్యక్షులుగా పుట్టపాక రాజయ్య, నల్లూరి మల్లేష్, ప్రధాన కార్యదర్శిగా కోదురుపాక అనిల్, కోశాధికారిగా మాల్యాల కుమార్, కార్యదర్శి గా పోట్ల షేర్ల అనిల్, లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, ఈ కార్యక్రమంలో రజక సంఘం మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ వర్ధంతి



**చురకలు విలేకరి, వెల్గటూర్, సెప్టెంబర్ 10 :** చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు మండల కేంద్రంలో రజక సంఘం మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. సంఘం మండల అధ్యక్షుడు కుమార్ ఆధ్వర్యంలో బస్ స్టాండ్ సమీపంలోని ఐలమ్మ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ సాయుధ పోరాటం రజాకార్ల ఉద్యమం, భూస్వామ్య పెత్తందారుల విధానాలకు విరోచితంగా పోరాటాలు చేసిన ఘనత చాకలి ఐలమ్మదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, శేఖర్, గంగాధర్, అనిల్, మల్లేష్, పుట్టపాక రాజయ్య, నరేందర్, అనిల్, శంకరయ్య, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు కుటుంబాల కుల బహిష్కరణ



### -కుల సంఘ నాయకులకు పోలీసుల కౌన్సిలింగ్

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 10 :** జగిత్యాల రూరల్ మండలం కల్లెడ గ్రామంలో నాలుగు కుటుంబాలను కుల బహిష్కరణ చేసిన సంఘటన వెలుగులోకి రావడం జిల్లాలో కలకలం రేపింది. ఇటీవలే ముగిసిన వినాయక నవరాత్రోత్సవాల్లో భాగంగా గణపతి చందా రూ. 1,116 ఇవ్వలేదనే కారణంతో కులపెద్దలు నాలుగు కుటుంబాలను కుల బహిష్కరణ చేశారు. అంతటితో ఆగకుండా కుల బహిష్కరణకు గురైన కుటుంబాలతో ఎవరైనా మాట్లాడితే రూ. 25వేల జరిమానా విధిస్తామని గ్రామంలో డప్పు చప్పుళ్లతో దండోరా వేయించారు. ఈ విషయం తెలుసుకున్న జగిత్యాల రూరల్ సీఐ సుధాకర్ ఆదేశాల మేరకు ఎస్ఐ సధాకర్ గ్రామానికి వెళ్లి ఇరుపక్షాలను పోలీస్ స్టేషన్కు తరలించి వారికి కౌన్సిలింగ్ నిర్వహించి, కేసుపై దర్యాప్తు చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ఎరుకల సంఘం అధ్యక్షునిగా కొనేటి బిక్షపతి



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట సెప్టెంబర్ 10 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ఏకలవ్య ఎరుకల సంఘం తెలంగాణ ఏకలవ్య ఎరుకల ప్రజా సమితి జిల్లా అధ్యక్షుడు కోనేటి పోచయ్య ఆధ్వర్యంలో ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ఎరుకల సంఘం ఏర్పాటు చేయడం జరిగింది . అధ్యక్షునిగా కొనేటి బిక్షపతి ఉపాధ్యక్షులు కొనేటి ఆంజనేయులు హనుమ మురళి ప్రధాన కార్యదర్శీ కోనేటి కోశాధికారిగా రాజయ్య మరియు తదితరులని ఎన్ని కోవడం జరిగింది.

## ఎల్వోసీల అందజేత



**చురకలు విలేకరి, జగిత్యాల, సెప్టెంబర్ 10 :** జగిత్యాల పట్టణంలోని చింత కుంటవాడకు చెందిన నక్క సుజాత కంటి సంబంధిత వ్యాధితో బాధపడుతూ చికిత్స నిమిత్తం ఆర్థికంగా ఇబ్బందులు పడుతుండగా స్థానిక నాయకు లు బాలె శంకర్ ఈ విషయాన్ని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ సీఎం సహాయనిధి నుండి నక్క సుజాత చికిత్స నిమిత్తం రూ. 2 లక్షల 50వేల ఎల్వోసిని మంజూరు చేయించి బుధవారం ఆమె కుటుంబసభ్యులకు అందించారు. అలాగే అర్వింద్ నగర్కు చెందిన శివరాత్రి రామ్ చరణ్ చేతి శస్త్రచికిత్స నిమిత్తం సీఎం సహాయ నిధి నుండి రూ. 75 వేల ఎల్వోసిని మంజూరు చేయించి వారి కుటుంబసభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గం ఎన్నిక



**చురకలు విలేకరి, ధర్మపురి, సెప్టెంబర్ 10 :** ధర్మపురి గ్రామపంచాయతీ కార్యదర్శుల నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఏర్పాటు చేసుకున్నారు. అధ్యక్షుదుగా నునావత్ రాజు, ఉపాధ్యక్షులు గడ్డం చందన, ప్రధాన కార్యదర్శిగా ఫకీర్ రాజు, కోశాధికారిగా రామకిస్టు జలంధర్‌లను ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడు రాజు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్యదర్శుల సమస్య ల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి




**చురకలు విలేకరి, ధర్మపురి, సెప్టెంబర్ 10 :** జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఆదేశాల మేరకు బుధవారం ధర్మపురి పట్టణంలో ని ప్రాథమిక పశు వైద్య కేంద్రం మొక్కలు నాటారు. వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డా. వేణుగోపాల్ దుంపల, సర్కిల్ ఇన్స్పెక్టర్ రాంనర్సింహారెడ్డి లు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాల్లో మొక్కలు నాటి సంరక్షించాలని వాటితో స్వచ్ఛమైన ఆక్సిజన్ అందుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఉదయ్ కుమార్ , ఏ ఇ మహేష్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మకు ఘన నివాళ్లు



**చురకలు విలేకరి, ధర్మపురి, సెప్టెంబర్ 10 :** ధర్మపురి పట్టణంలోని చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద 40వ వర్ధంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ధర్మపురి మండల, పట్టణ రజక సంఘం ఆధ్వర్యంలో ఐలమ్మ విగ్రహానికి పూల మూలలు వేసి నివాళులు అర్పించారు. పలువురు ఐలమ్మ తెలంగాణ ఉద్యమంలో పాత్రను సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల రజక సంఘం అధ్యక్షుడు ర్యాగల నారాయణ, పట్టణ అధ్యక్షుడు కొనపర్తి రాజేంద్రప్రసాద్, నాయకులు గుండారపు నరసయ్య, పోగుల గుండయ్య ద్యావనపెల్లి కేధర్, ఓగేటి అంజన్న, కొనపర్తి రాములు రామన్న, సత్తన్న, తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి పుష్కరఘాట్లను పరిశీలించిన కలెక్టర్



**చురకలు విలేకరి, ధర్మపురి, సెప్టెంబర్ 10 :** 2027 సంవత్సరంలో గోదావరి పుష్కరాలు రానున్న నేపథ్యంలో మంగళవారం సాయంత్రం దేవదాయ శాఖ కమిషనర్ శైలజ రామయ్యర్ దూర దృశ్య మాధ్యమంలో సమావేశం నిర్వహించగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ బుధవారం ధర్మపురి పట్టణంలోని గోదావరి నది మరియు ఘాట్లను పరిశీలించారు. గోదావరి పుష్కరాలకు లక్షలాది భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున సంబంధించిన అధికారులతో సమీక్షించి పుష్కరాల ఏర్పాటుపై చర్చించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్, ధర్మపురి తహశీల్దార్ ఎరుకొండ శ్రీనివాస్, ఆలయ కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ మామిళ్ల శ్రీనివాస్ రావు, ఆలయ చైర్మన్ జక్కు రవీందర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సంఘనబట్ల దినేష్ ,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సంకటాలు తొలిగించే సంకటహర వ్రతం

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ సెప్టెంబర్ 10 :** భాద్ర పద మాసం శుక్లపక్షము బుధవారం రోజున సంకష్టహర చతుర్థి పూజలు భక్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంథని పట్టణంలోని శ్రీ మహాగణపతి ఆలయంలో స్వామివారిని దర్శించుకోవడానికి భక్తులు తరలివచ్చారు. సంకష్టహర చతుర్థి ప్రాముఖ్యత : సంకటము' అంటే ఇబ్బంది, బాధ, కష్టము, ఆపద మొదలైన అర్థాలను చెప్పుకోవచ్చు. వీటన్నింటినీ తొలగించేదే "సంకటహర వ్రతం". గణపతిని ఆలంబనగా చేసుకుని ఆచరించే ఈ వ్రతానికి 'సంకష్టహర చతుర్థి' అని కూడా పేరు. దీన్నే సంకష్టహర చవితి (సంకటహర చవితి) అని కూడా అంటారు.గణపతి విఘ్నాలను కలిగించే దేవుడని, ప్రతీ పనిలోనూ ముందుగా ఆయనను పూజిస్తే మాత్రం విఘ్నాలను కలిగించడనే భావన ఉంది. కానీ ఆ భావన సరికాదు. వాస్తవానికి చెడు పనులకు విఘ్నాలను కలిగించి, మంచి పనులు నిరాటంకంగా సాగింపజేసే దైవమే గణపతి. కాగా ఈ సంకటహర వ్రతాన్ని ఆచరించడం వలన ఇబ్బందులు తొలగి అనుకున్న పనులు నెరవేరుతాయని శాస్త్రాల్లో పేర్కొనబడింది. సంకటహర వ్రతాన్ని ప్రతీ నెలలో కూడా ఆచరించవచ్చు. నెలలో బహుళములో



పౌర్ణమి తర్వాత వచ్చే చవితి రోజున ఈ వ్రతాన్ని ఆచరించాలి. అంటే పౌర్ణమి తరువాత 3-4 రోజులలో ఈ సంకటహర చవితి వస్తుంది. ఇక ప్రదోషకాలములో అంటే సూర్యాస్తమయ సమయములో ఏ రోజున చవితి ఉంటుందో ఆ రోజుననే సంకటహర చవితిని ఆచరించాలి. సాధారణంగా రెండు రోజులలో సూర్యాస్తమయ సమయానికి చవితి ఉండటం జరుగదు. ఒకవేళ ఎప్పుడైనా అలా జరిగినప్పుడు రెండవ రోజునే సంకటహర చవితిని జరుపుకోవాలి. అవకాశాన్ని బట్టి 3,5,9,11,21 నెలల పాటు ఈ వ్రతాన్ని ఆచరించవచ్చు. సంకటహర వ్రతాన్ని నెలలో బహుళ చవితిరోజున ప్రారంభించాలి. వ్రతాన్ని ఆచరించేవారు ఉదయాన్నే ఇంటిని శుభ్రం చేసుకొని, ఆ తరువాత తలంటుస్నానాన్ని చేయాలి. తరువాత శుభ్రమైన వస్త్రాలను ధరించి పూజకు సిద్ధం చేసుకోవాలి. ఇంటిలోని దేవునిగదిలోనో లేదా అనుకూలమైన చోట పీటవేసి, దానిపై ముగ్గును వేయాలి. పీటపై గణపతి విగ్రహాన్ని కాని, చిత్రపటాన్ని కాని నెలకొల్పుకోవాలి. తరువాత ఒక చిన్నపళ్ళెములో బియ్యాన్ని పోయాలి. అనంతరం పసుపుముద్దతో మహాగణపతిని చేసుకొని ఒక తమలపాకుపై ఆ పసుపుతో గణపతిని ఉంచాలి. తరువాత ఆ తమలపాకు కొన తూర్పు వైపునకు లేదా ఉత్తరం వైపుగా ఉండేటట్లుగా పళ్ళెంలో బియ్యముపై ఉంచి నిర్విఘ్నంగా వ్రతం పూర్తయ్యేందుకు, మహా గణపతి పూజను చేయాలి.ఆ తరువాత ఎరుపు లేదా తెల్లని వస్త్రాన్ని (జాకెట్పసును) తీసుకొని దానికి నాలుగు వైపుల పసుపును పూయాలి. అనంతరం వస్త్రాన్ని స్వామిముందు వరచి, అనుకున్న కోరికను నెరవేర్చమని ప్రార్థించాలి.స్వామిని తలచుకుంటూ మూడు దోసిళ్ళ బియ్యాన్ని వస్త్రంపై వేయాలి. అదేవిధంగా రెండు ఖర్జూరాలు, రెండు వక్కలు, దక్షిణ ఉంచిన తాంబూలాన్ని బియ్యంలో ఉంచాలి. తిరిగి మరొక్కసారి మనసులో కోరికను నెరవేర్చమని స్వామిని వేడుకుంటూ, దాన్ని మూటగా కట్టాలి. అనంతరం యధావిధిగా గణపతిని పూజించాలి. పూజలో గణపతికి ఇష్టమైన దూర్వాలు ( గరికను ) సమర్పించాలి. గణపతి ఆలయానికి వెళ్లి స్వామిని దర్శించి 21 ప్రదక్షిణలు చేయాలి. సూర్యాస్తమయం తరువాత తిరిగి స్నానం చేసి గణపతి ముందు దీపారాధనను చేసి, లఘువుగా స్వామిని పూజించాలి. చంద్రోదయ సమయం సమయం తర్వాత భోజనం చేయాలి. వ్రతం చేసిన రోజున సూర్యాస్తమయం అయ్యేంతవరకు (సాయంకాల పూజ పూర్తయ్యేంత వరకు) ఉప్పు కలిపిన పదార్థాల్ని, ఉడికిన పదార్థాలను తినకూడదు. పాలు తీసుకోవచ్చు. ఈ విధంగా అనుకున్నన్ని నెలలు (3,5,11 లేదా 21 చవితులు) వ్రతాన్ని ఆచరించాలి. నియమం పూర్తయిన తరువాత ముడుపు కట్టిన బియ్యాన్ని తీపిగా పొంగలి చేసి గణపతికి నివేదించి, వ్రతాన్ని పూర్తి చేయాలి. ఈ వ్రతం వలన అనుకున్న పనులు తప్పకుండా నెరవేరుతాయని శాస్త్రాల్లో వివరించబడింది.

## నేడు గణేష్ నిమజ్జనం విజయోత్సవం




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ సెప్టెంబర్ 10 :** కమాన్ పూర్ మండల కేంద్రంలోని శ్రీ ఆది వరహస్వామి క్షేత్రంలో గురువారం ఉదయం 10 గంటలకు గణేష్ నిమజ్జన విజయోత్సవం నిర్వహించడం జరుగుతుందని గణేష్ నిమజ్జన కమిటీ ఒక ప్రకటనలో పేర్కొంది. ఇటీవల గుండారం రిజర్వాయర్లో గణేష్ నిమజ్జోత్సవం ఘనంగా నిర్వహించారు ఇందులో పనిచేసిన వారికి శాలువాతో సత్కరించి మెమొంటో అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి మంథని ఆర్ డి ఓ సురేష్ జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య సింగరేణి ఆర్జే శ్రీ జి ఎం సుధాకర్ రావు స్థానిక తహసిల్దార్ వాసంతి ఎస్సై కొట్టే ప్రసాద్ ఎంపీడీవో గంగాల లలిత లైన్స్ క్లబ్ అధ్యక్షులు సాన రామకృష్ణారెడ్డి తదితరులు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు.

## కాంగ్రెస్ నాయకున్ని పరామర్శించిన ఏఎంసీ చైర్మన్



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ సెప్టెంబర్ 9:** కమాన్ పూర్ మండలం పెంచికల పేటకు చెందిన పల్లె కనకయ్యను కమాన్ పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాలా రాజు మంగళవారం పరామర్శిం చారు. గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న పల్లె కనకయ్యను వైనాల రాజు పరామర్శించి రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ద్వారా వచ్చిన సందేశమైన త్వరగా కోలుకుంటావు ధైర్యంగా ఉండాలని మంత్రి శ్రీధర్ బాబు పల్లె కనకయ్యకు సందేశం ఇచ్చారు. వైనాల రాజు తో పాటు చొప్పరి శేఖర్, లల్లు, బొజ్జ సతీష్, నల్లెల్లి శంకర్ పటేల్ పాల్గొన్నారు.

### జమాతే ఇస్లామీ

## ఎక్స్‌పోకు రండి



**కరీంనగర్, సెప్టెంబర్ 10-**మహమ్మద్ ప్రవక్త జన్మదిన మాసోత్సవాల సందర్భంగా, జమాతే ఇస్లామీ హింద్ ఆధ్వర్యంలో ఈనెల 19, 20, 21వ తేదీల్లో సర్కస్ గ్రౌండ్లో నిర్వహిస్తున్న ఎక్స్ పో-2025కు రావాలని, జిల్లా పోలీస్ కమిషనర్ గౌస్ ఆలంను, ఆయన క్యాంపు కార్యాలయంలో, ఎంఐఎం నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ సారథ్యంలో ఆసంస్థ ప్రతినిధులు మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వానించారు. ఈజన్మదిన మాసోత్సవాల సందర్భంగా కరీంనగర్ జిల్లాలో ఒక లక్ష మందిని కుల మతాలకతీతంగా కలిసి మహమ్మద్ ప్రవక్త జీవిత చరిత్రను ఆయన జీవితంలో చేసినటువంటి మంచి కార్యక్రమాలను యావత్తు సమాజానికి తెలియపరచి వారిని చైతన్యవంతులుగా చేయడమే జమాతే ఇస్లామీ హింద్ ముఖ్య ఉద్దేశమని, జమాతే ఇస్లామి హింద్ అధ్యక్షుడు సోహైబ్ అహ్మద్ ఖాన్ తెలిపారు. సెప్టెంబర్ 19, 20, 21వ తేదీలలో ఎక్స్ పో ఉంటుందన్నారు. ఇందులో వివిధ స్టాళ్లను ఏర్పాటు చేసి ప్రవక్త జీవిత చరిత్ర కు సంబంధించిన పుస్తకాలను, వివిధ అంశాలను అందుబాటులో ఉంచుతామన్నారు. చివరి రోజు 21న సుమారు వేలాది మందితో భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ ఆధ్యాత్మిక బహిరంగ సభకు జమాతే ఇస్లామీ హింద్ జాతీయ అధ్యక్షునితోపాటు, రాష్ట్ర అధ్యక్షుడు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులందరూ హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, జమాతే ఇస్లామీ హింద్ నాయకులు మహమ్మద్ ఖైరోద్దీన్, నయిమ్, అజీజ్ మహమ్మద్, యాసిర్ అహ్మద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# పరిషత్తు ఎన్నికలపై ఇంకా సందిగ్ధమే.. ?





**-పండగలవేళ...**

**హీటెక్కుతున్న పల్లెలు**

**-ఎన్నికలకు సిద్ధమవుతున్న నేతలు**

**(కోరెం సుధాకర్ రెడ్డి, చురకలు ప్రతినిధి, హుజురాబాద్)**

ఒకవైపు బతుకమ్మ, దసరాకు గ్రామాలకు సిద్ధమవుతుండగా.. మరో వైపు నెమ్మదిగా రాజకీయ వాతావరణం కూడా వేడెక్కుతోంది. మొదట మండల, జిల్లా పరిషత్తు ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. తదనంతరమే గ్రామపంచాయతీ, మున్సిపల్ ఎన్నికలు జరగనున్నాయి. నిజానికి ఇప్పటికే స్థానిక ఎన్నికలన్నీ పూర్తి కావాల్సివుంది. కానీ.. బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల అంశంతో పాటు ఇతర సాంకేతిక కారణాలతో ఎన్నికలు ఆలస్యమ య్యాయి. ఐతే సెప్టెంబర్ 30లోపు ఎన్నికలు నిర్వహించాలని కోర్టు కూడా ఆదేశించిన విషయం తెలిసిందే. ఇక స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ అంశంపై ఇంకా సందిగ్దత కొనసాగుతోంది. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీతో పాటు కేబినెట్లో తీర్మానించినా.. కేంద్రం కూడా ఆమోదించాల్సి ఉంది. ఈ విషయమై ఇంకా సందిగ్దత నెలకొంది. అయినప్పటికీ హైకోర్టు ఆదేశాలకు లోబడి ఎన్నికలు నిర్వహించాల్సిన బాధ్యత ఇటు రాష్ట్ర ప్రభుత్వంపై అటు రాష్ట్ర ఎన్నికల కమిషన్ పై ఉంది. ఐతే అధికార యంత్రాంగం మాత్రం ఎన్నికలకు సర్వం సిద్ధం చేసింది. ఇప్పటికే ఓటరు లిస్టులు, బ్యాలెట్ పేపర్లు కూడా సిద్ధమయ్యాయి. ఎన్నికల నోటిఫికేషన్ రావడమే ఆలస్యం.. నామినేషన్లు వేసేందుకు నేతలుకూడా సిద్ధమవుతున్నారు. అయితే.. ఒకవైపు ఇందిరమ్మ ఇళ్ల విషయంలో వివాదాలు, మరోవైపు యూరియా కొరతతో రైతులు ఇబ్బందులు పడుతున్నవేళ.. ఎన్నికలు మరో మూడు నెలలు వాయిదావేస్తేనే.. మంచిదని అధికార కాంగ్రెస్ పార్టీ భావిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. రాష్ట్రంలో 566 ఎంపిపి, జెడ్పిటిసి, 5773 ఎంపిటిసి స్థానాలున్నాయి. అలాగే 12778 గ్రామపంచాయతీలు, సుమారు 1,12,000 వార్డులు ఉన్నాయి. ఇదిలాఉంటే.. కొన్ని గ్రామపంచాయతీలు, ఎంపిటిసి స్థానాలు మున్సిపాలిటీలలో కలిసినందువల్ల అక్కడ ఇక మున్సిపల్ ఎన్నికలే జరుగుతాయి. ఏది ఏమైనా రాబోయే ప్రాముఖ్యత కలిగిన పండుగలకు ఒకవైపు ప్రజలు సిద్ధమవుతుందంగా.. మరోవైపు వ్యూహ ప్రతివ్యూహాలతో ఆధిపత్యం ప్రదర్శించాలని రాజకీయ పార్టీలు, నేతలు, ఆశావహులు సన్నద్ధమవుతున్నారు. ఐతే.. ఎన్నికలు జరుగుతాయా? లేక ప్రభుత్వం వాయిదా వేస్తుందా? అనే చర్చ కూడా జరుగుతోంది.